THE ANDHRA PATRIKA - MADRAS

6 పేజీలు వెల 1 అణా.

ఆంధ్రలో వర్తక వాణిజ్యాభివృద్ధి అవకాశం : కర్నూలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు
—5 వ పేజీ

ఆంధ్రపత్రిక

పశ్చిమగోదావరి డెల్టాకు తుంగభద్ర నీటి సప్లయి : జిల్లా వ్యవసాయసంఘ సూచన
—6 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 230 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారము 21-11-1953

ఆంధ్రులు తమ ఉత్సాహ చైతన్యాలను రాష్ట్రాభ్యున్నతికి ఉపయోగించాలి

గవర్నర్ త్రివేదీ ఉద్బోధ

తుంగభద్ర ప్రాజెక్టుకింద ఆయకట్టు అభివృద్ధి పెద్దసమస్యేనని ప్రకటన

విలేఖరులతో గోష్ఠి: ఉభయగోదావరిజిల్లాలలో పర్యటన అనుభవాల వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 20: "ఇటీవల నేను డెల్టాజిల్లాలలో పర్యటించినప్పుడు. నూతనరాష్ట్రంపట్ల అపరిమిత ఉత్సాహం, ప్రబలాభిమానం కనిపించినవి. ఏదో ఒక విధంగా రాష్ట్రంలోని చైతన్యశక్తులను, ఉత్సాహాన్ని, అభిమానాన్ని, స్వయంసహాయ శక్తిని ప్రజాసేవను నిర్మాణాత్మక కృషికి వినియోగించుకోవాలి. తుంగభద్రప్రాజెక్టు కింద ఆయకట్టును అభివృద్ధిచెయ్యడం ఒక పెద్ద సమస్యగా వున్నది." అని ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీగారు ఇక్కడి రాజభవనంలో నేడు పత్రికావి లేఖరులతో ప్రసంగించుతూ అన్నారు.

ఉభయగోదావరి జిల్లాలలో తమ పర్యటనాను భవా లను గవర్నరు శ్రీ త్రివేదీ పెటి సమావేశంలో వివరించారు. ప్రత్యేకవిశేషాలలో ఆంధ్ర గవర్నరు ఇష్టాగోష్ఠి సమావేశం జరపడం ఇదే మొదటిదారి.

తుంగభద్ర ప్రాజెక్టు గురించి ఆయన ఇలా అన్నారు:

"తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించి సంతృప్తికరమైన దానికింద ఆయకట్టును అభివృద్ధి చెయ్యడం పెద్ద సమస్యగా వున్నది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు కిందనున్న ఆయకట్టులో చేరిన ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక సిబ్బంది పనిచేస్తున్నది. ఆ ప్రాజెక్టు కింద ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టున్నది. అందులో రెండున్నర లక్షల ఎకరాలు ప్రస్తుతం పూర్తులో వున్నవి. ఇందులో లక్షా ఇరవై వేల ఎకరాలు ఆంధ్రలో వున్నాయి. మిగతా భాగం మైసూరు సంస్థానంలో వున్నది. ఈ ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యాలు చాలా సమృద్ధిగా అమలుజరుగుతున్నాయి. నీళ్ళకు బాగా అలవాటుపడ్డ ప్రజలున్న పంజాబు రాష్ట్రంలో కంటె ఈ ప్రాంతంలో నీటిపారుదల సౌకర్యాలన్నీ పూర్తిగా అభివృద్ధికావడానికి ఇంకా చాలా యేండ్లు పట్టవచ్చు.

ప్రపంచమంతటా నీళ్ళనుచూడనివారూ, ఆ నీళ్ళతో ఏమిచెయ్యాలో తెలియనివారూ రాయలసీమలో వున్నారు. నీళ్ళకొరతివలన ఆంధ్రరాష్ట్రమంతా పర్యటించాలని నా వుద్దేశం."

ప్రజారోగ్యం

ఆ తరువాత ఆంధ్రలో ప్రజారోగ్యం గురించీ, కాయలసీమలో ఎక్కువగావున్న నారికురుపువ్యాధి గురించీ ప్రజానీకం నారికురుపు నిరోధానికి చాలా సులభమైన చికిత్సవున్నదని గవర్నరు అన్నారు. తాళ్ళ మంచి నీళ్ళకొచ్చిన నీళ్ళు మల్లుగుడ్డతో వడబోయడమే ఆ చికిత్స అంటూ శ్రీ త్రివేదీ యిలా చెప్పారు:

"వ్యక్తిగతంగానూ సమష్టిగానూ చాలా చెయవచ్చు. ఈ వ్యాధి మనుషులు అనుసరించే పద్ధతులను బట్టి వస్తుంది. ఈ వ్యాధి నిరోధానికి గాను ప్రజలకు మల్లుగుడ్డ పంపిణీచేస్తే బాగుంటుంది.

"ఆంధ్రులలో స్వయం సహాయ శక్తి, ప్రజాసేవాసూక్తి విశేషంగా వున్నతనే విషయంలో అనుమానమేమీ లేదు. ఆయా ప్రాంతాలలో జరుగవలసిన ప్రతి చిన్నపనికీ పెద్దపనికీ ప్రభుత్వసహాయ అపేక్షించే అలవాటును దొరపడుతుంటా మేము విరుద్ధాభిప్రాయపరిచాము. ఉదాహరణకు, ఒక పంచాయతీ రోడ్డు తీసి అధ్వర్యంలో వున్నా రోడ్డును బాగు చేయించాలనుకొండి. ఆ ప్రాంతంలోని ప్రజల సహకారంతో ఆ పంచాయితీ రోడ్డు విధిపనిచేసి రోడ్డు బాగుచేయించాలి. పంచాయితీబోర్డుల శివార్లలో వున్న రోడ్లను అభివృద్ధిచేయవలసిన బాధ్యతి ఆయాపంచాయితీలదే.

పదేండ్లు అవిరళకృషి చెయ్యాలి

"ఆంధ్రలోని ప్రతి ఒక్క యూనిట్టు పదేండ్లు అవిరళకృషి సాగించితే ఆంధ్ర రాష్ట్ర రూపురేఖలు గొప్పగా మారిపోగలవని నా అభిప్రాయం.

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర పోర్టుడిపార్టుమెంటువారి జిల్లాలలో పనిపాటలకు ఏ మాత్రం ఇబ్బంది కలగకూడదు. కొత్త రాష్ట్ర పోర్టుడిపార్టుమెంటు పాటుపడుతుంటే ఆధ్యక్షులను ఎదుర్కొనవలసినవి ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలకంటే మారుమూల వివిధ ప్రభుత్వశాఖల అధికారుల కార్యాలయాలమీద కూడా అధ్యక్షులు కలుగవచ్చు. కాబట్టి ప్రధాన కార్యాలయాలకు మారుమూల కార్యాలయాలకు మధ్య సమన్వయం కలుగవలసి వుంటుంది. ప్రత్యేకాంధ్ర రాష్ట్రంలో ఒక జోటు, ప్రభుత్వశాఖల ప్రధానాధికారుల కార్యాలయాలు మరొకచోట వుంటే కార్యకలాపాలు ఒకచోటే జరుగుతుంటే బాగుంటుంది. ఇట్లా జరిగితే సంస్థానాలు కలవడం ప్రజాస్వామ్య పద్ధతిలో, ప్రాంతాలు కలిసి ఆంధ్రరాష్ట్రంగా ఏర్పడేటప్పుడు ఏమి జరగవలసిన దానికి ఒక నమూనా ఏర్పడుతుంది.

"ఆంధ్రులు తమ ఉత్సాహ చైతన్యాలను రాష్ట్రాభ్యున్నతికి ఉపయోగించాలి. ఇప్పుడు ఆంధ్రులు ఒప్పందం చేసుకోవలసిన సమస్యలు కర్నూలు రాజధాని త్వరలో కోరబోతున్నట్లు నేడు లండనులో అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

నెల్లూరు సమావేశం అంతర్జాతీయ పైరుద్యోగాలను తగ్గించటానికి జరుగుతుంది. ఇంకా ఎక్కువ చేస్తుందని పోలియట్ ప్రతినిధి విషినస్కీ. నేడు పనిలో రాజకీయ సంఘంలో నిరుద్యోగం చాలా సమస్యలు ఉన్నాయి. ఈ కారణాలవల్ల రష్యా తో సంప్రదింపులు అవసరమే నని ఇక్కడ గట్టి అభిప్రాయం ఏర్పడింది.

ఆసియా సమస్యలపై కొరియా రాజ్యాల సమావేశం జరపాలని రష్యా సూచించటంలో ఇండోచైనా సమస్యపై చర్చించే అవకాశం చూపించవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది. ప్రస్తుతానికి చర్చిల్ మాలెంకోవ్ తో జరిపే సంభాషణలు కేవలం బ్రిటిషు పద్ధతిలో, ప్రాముఖ్యతా లేంకోవ్-చర్చిల్ సమావేశాన్ని సమర్థించవచ్చును.

ఆస్ట్రియాకు స్వాతంత్ర్యం ఇస్తూ రాంతి ఒప్పందం చేసుకోవడానికి సమావేశం కావలసిందని పశ్చిమ రాజ్యాలు రష్యాకు త్వరలో కోరబోతున్నట్లు నేడు లండనులో అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

నెల్లూరు సమావేశం అంతర్జాతీయ పైరుద్యోగాలను తగ్గించటానికి జరుగుతుంది. ఇంకా ఎక్కువ చేస్తుందని పోలియట్ ప్రతినిధి విషినస్కీ. నేడు పనిలో రాజకీయ సంఘంలో చర్చించారు. మూడోకూటమి లేదనీ, పశ్చిమ రాజ్యాలు రష్యా విషయంలో సంప్రదింపులు జరపటానికి ఆసక్తి చూపుతున్నాయనీ అభిప్రాయపడుతున్నారు.

గంటల పంచాంగం

శ్రీ విజయనామ సంవత్సర కార్తిక బహుళ ప్రథమ 1953 నవంబరు 21 శనివారం

సూర్యోదయం తా 2-7 కృష్ణ తి 12-48 క్షయం తా 8-34 ఉ 5-8 కు.

బహుళ ద్వితీయ నవంబరు 22 ఆదివారం సూర్యోదయం తా 12-8 రోహిణి 11-1 క్షయం తా 4-31 ఉ 5-52కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు ముందుకంటిన నవరు యుక్రియకు తక్క మనుజులకు కగిగి తా కొరకుండ కవిసేయుటకని కరాయుటను కరమధర్మకరకుం కెంపన్.(మహాసంకల్పం)

శ్రీ విజయ నామ సంవత్సర కార్తిక బహుళ ప్రథమ శనివారం

పాకిస్తాన్ గవర్నర్ జనరల్ వాదం

పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోవడం భారత ప్రభుత్వం అభిమతంగాదు. పాకిస్తాన్ ప్రభుత్వం ఏ సమస్యపై, ఏ విధానాన్ని అనుసరించాలో ఎలాంటి ఇస్తూవుండాలనే అభిలాష భారతప్రభుత్వానికి లేదు. అంత మాత్రాన పాకిస్తాన్‌లో జరిగే సంఘటనలను, పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరించే విధానాలను గురించి భారతప్రభుత్వం విచారింపకుండా వుండలేదు. పాకిస్తాన్ భారతదేశానికి పరిపాలనా రాజ్యాంగాన్ని వుల్లంఘించాలనూ పాకిస్తాన్ గతిని భారతప్రభుత్వం గమనిస్తూ వుండక తప్పదు.

భారత ప్రధానమంత్రి నెహ్రూ పాకిస్తాన్ రాజ్యాంగం గురించీ, అమెరికా - పాకిస్తాన్ ప్రభుత్వాలు సైనిక ఒప్పందం కుదుర్చుకొనున్నవను వార్తలనుగురించీ వెల్లడించిన అభిప్రాయాలు ఈ సంఘటనలు భారతప్రజల్లో కల్గించిన ఆందోళనను మాత్రమే వ్యక్తం చేసినవి. ఒక వ్యవహారంపై అభిప్రాయాన్ని ప్రకటించడం ఆ వ్యవహారంలో జోక్యంకల్గించుకోవడంకాదు. పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలకు రాజ్యాంగరీత్యా రక్షణలు సమకూరనిపక్షంలో భారతదేశము పాకిస్తాన్ దర్యల ఫలితాలనుఅనుభవించవలసివుంటుంది. కనుక పాకిస్తాన్ రాజ్యాంగం ఆదేశంలోని అల్పసంఖ్యాకులకు రక్షణ నివ్వగలదా లేదా అన్న విషయాన్ని భారతప్రభుత్వం విచారించక తప్పదు.

రాజ్యాంగానికి ఒక మతం సూత్రాలు, సిద్ధాంతాలు ప్రాతిపదిక అయినప్పుడు ఆ మతం ఎంత గొప్పదైనా, ఇతర మతిమూలవారికి న్యాయం జరుగదు. ఇస్లాం మతం అన్ని మతిమూలవారిని సమానంగానే మాడమని బోధించిన, పాకిస్తాన్ రాజ్యాంగ కర్తలు పాకిస్తాన్ అధిపతిగా ముస్లిమేతరులు ఉండరాదని నిబంధించడంతో న్యాయం, ధర్మం ఏమున్నది? ఇస్లాంమతం దృష్టిలో మానవులందరూ, వారే మతానికి చెందినవారైనా సమానులే అయినప్పుడు, అట్టి మతం ఆధారంగా తయారైన రాజ్యాంగంలో ఇట్టి విచక్షణకు స్థానం వుండరాదు.

మతం ఆధారంగా, ప్రధానంగా, ఏర్పాటైన రాజ్యాలు మధ్యయుగంలో ఎలాంటి విషాదసంఘటనలకు దారితీసినవో పాకిస్తాన్ గవర్నరు జనరల్ అయినా మరికొంచెం వుండు. సర్వమానవ సౌభ్రాతృత్వం సాధించడానికి సర్వత్రా కృషిజరుగుతూ వుండగా, రాజ్యాంగంలో మతాన్ని ప్రవేశపెట్టడం ఎవరికైనా అశ్చర్యాన్ని కల్గిస్తుంది. భారత ప్రధానమంత్రి పాకిస్తాన్ రాజ్యాంగం గురించి తన అభిప్రాయాన్ని ప్రకటించిరే గాని ఆ రాజ్యాంగాన్ని మార్చమని పాకిస్తాన్‌ను అభ్యర్థించలేదు. పాకిస్తాన్ రాజ్యాంగం, ఆ దేశంలో ఎలాంటి సమస్యలను సృష్టిస్తుందో ఆ సమస్యలకు భారతదేశంలోని పరిస్థితులపై ఎలాంటిప్రభావం వుంటుందో విచారించుకోవలసిన బాధ్యత భారత ప్రధానమంత్రిదే నని పాకిస్తాన్ గవర్నరు జనరల్ అయినా అంగీకరించక తప్పదు.

ఇక అమెరికా అయుధాలను సమకూర్చే సందర్భంలో ఆ దేశానికి తమ దేశంలో సైనిక స్థావరాలివ్వగలమని పాకిస్తాన్ గవర్నరు జనరల్ అమెరికా అధ్యక్షునికి సూచించినట్లు ప్రకటితమైన వార్తలు ఒక్క భారత దేశాన్నే గాక, పాకిస్తాన్ సరిహద్దులలో వున్న అన్ని దేశాలనూ కలవరపెట్టినవి. అమెరికా - భారతదేశాలకు శత్రుత్వం లేదు. అనేకవిషయాల్లో రెండు దేశాల్లూ పరస్పరం సహకరించుకుంటూ మాంసాభ్యుదయానికి, ప్రపంచశాంతికి కృషి చేస్తున్నవి. అయినప్పటికీ పాకిస్తాన్ ఆయుధబలాన్ని వృద్ధి చేసుకుంటూ, ఇతర దేశాలకు సైనిక స్థావరాలను ఏర్పాటు చేయడం భారత దేశ భద్రతకు ఏతుణంలో అయినా భంగం కల్గించవచ్చును. ఆ అందోళనతనే భారత ప్రధానమంత్రి అమెరికా ప్రభుత్వానికి తెలియజేశారు. ఇది పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోవడం ఎలా అవుతుంది? అయినా నెహ్రూ ప్రకటనకు అమెరికాకు లేని అభ్యంతరం పాకిస్తానుకు ఎందుకు?

కొరియా రాజకీయ సమావేశం

కమ్యూనిస్టు సూచనలపై డీన్ ఆక్షేపం

శాంతినగర్, నవంబర్ 19: కొరియా రాజకీయసమావేశంలో తటస్థరాజ్యాలు పాల్గొనే విషయమై కమ్యూనిస్టులు చేసిన కొత్తసూచనలు సంప్రదింపులకు మంచి అవకాశాన్ని ఇస్తున్నవని అమెరికా ప్రతినిధి ఆర్థర్ డీన్ నేడిక్కడ వెల్లడించారు.

(తటస్థరాజ్యాలు సమావేశంలో పాల్గొనటమన్నది సంప్రదింపులు సాఫీగా జరిగేట్లు చూసేందుకనీ, ప్రధాన విషయాలమీద తటస్థప్రతినిధుల అభిప్రాయంవల్ల పరిస్థితులుమారటం జరగదనీ కమ్యూనిస్టులు చెప్పినట్లు లోగడ వార్తలు వచ్చినవి.)

ఈ సమావేశ ఉద్దేశ్యప్రతినిధుల సమావేశంలో డీన్ మాట్లాడుతూ, కమ్యూనిస్టులు ప్రతిపాదించిన రీతి తటస్థదేశాల్లో ఇండియా ఒక్కటే కొరియాలో శాంతిపాధనకు తోడ్పడ్డదని అన్నారు.

నేటి సమావేశంలో కొరియా ప్రతినిధి కిమ్ బోక్ డీన్ ప్రశ్నలకు జవాబిస్తూ రౌండ్ టేబుల్ సమావేశంలో తమ అభిప్రాయాన్ని వివరించారు. ఈ సమావేశంలో జరిగే నిర్ణయాలకు ముందు ఉభయప్రత్యేక పక్షాలూ, ఉత్తర, దక్షిణ కొరియాలూ ఏకగ్రీవంగా అంగీకరించటం అవసరమని అయిన అన్నారు. ప్రత్యేకపక్షాల మధ్య సమావేశమని తాము చెప్పినదానికి అర్థంచెప్పుతూ, ఉభయపక్షాలకూ సమానధాయలో ఉండాలనీ, మిత్రరాజ్యాలపక్షంలో దక్షిణ కొరియా, మిగిలిన 16 దేశాలు, కమ్యూనిస్టుల పక్షంలో ఉత్తరకొరియా, చైనాలు ఉండాలనీ, ఇందులో నిర్ణయాలు పరస్పర సమ్మతిమీదనే జరగాలిగాని సంఖ్యాబలంమీద ఆధారపడజూడదనీ అయిన తెలియజేశారు.

తటస్థదేశాలు ఎవరికి సమ్మతం కాకూడదనీ, అయితే సంప్రదింపులు యుద్ధవిరమణ సంప్రదింపుల భిక్షలో పడకుండా అవి సరిదిద్దుకోగలవనీ డీన్ బోక్ అన్నారు.

సమావేశంలో ఎవరెవరు పాల్గొనాలి, అది ఎక్కడజరగాలి అన్న అంశాలపై ఒప్పందంకుదిరితే, సమావేశం జాలువనవారాలపాటు జరపాలని కమ్యూనిస్టులు ఈనాడు సూచించినట్లు న్యూయార్క్ టైమ్స్ విలేకరి వెల్లడించింది.

ఢిల్లీ టెస్టులో రామ్‌చంద్ పెంపరీ

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఇండియా-న్యూజిలాండ్ మధ్య రామ్‌చంద్ పెంపరీ ఇటీవలి టెస్టు మ్యాచ్‌లో ఈ నెల 16 నుండి ఇండియా మొదటి ఇన్నింగ్స్ 387 పరుగులకు పూర్తి అయింది. ఇందులో రామ్‌చంద్ 119 పరుగులకు 250 నిమిషాల్లో చేశాడు. ఉమ్రిగర్ 80 పరుగులకు అవుటు కాగా, గుప్తా 28 పరుగులకు రన్ అవుట్ అయినాడు.

రాజధానిసమస్యపై వివిధపక్షసభ్యులగోష్ఠి

గుంటూరు-విజయవాడ ప్రతిపాదనకే ఎక్కువమంది మొగ్గు

అసెంబ్లీలో తీర్మానాన్ని చర్చకు తెచ్చే మార్గంపై సమాలోచనలు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, నవంబరు 20: కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కృషికార్ పార్టీల ప్రతినిధులు కొందరు యీ ఉదయం యిక్కడి సమావేశమై 23-వ తేదీన సమావేశమౌతున్న శాసనసభలో ఆంధ్రరాష్ట్ర రాజధాని విషయం దర్పకు తీసుకొని వచ్చేమార్గాలను, రాజధానిని గుంటూరు విజయవాడ ప్రాంతాలలో నెలకొల్పాలనే ప్రతిపాదనకు కావలసిన బలం సాధించడాన్ని గురించి చర్చలు జరిపారు

పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్తి రఘురామయ్య, శ్రీ యస్. జి. రంగా, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఈ ఉదయం యిక్కడికి వచ్చారు. వ్యవసాయ మంత్రి శ్రీ గొట్టు అప్పన్న, శ్రీ పీడికొండ వెంకట రామారావు, శ్రీ భూపతిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. శ్రీ రంగాగారు, ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు గార్లు యిద్దరూ తెనాలినుంచి వచ్చారు. వారి విషయం గురించి చర్చించినటులు తెలుస్తున్నది. రేపు ఉదయం యిక్కడ సమావేశ మౌతున్న ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం రాజధాని సూచిస్తి చర్చించి నిర్ణయంతీసుకోగలదని తెలుస్తున్నది.

కాసేపట్లో సభ్యులు గుంటూరు విజయవాడ ప్రతిపాదనకు కావలసినదేశాలు మెజారిటీ కాగలదనే గట్టినమ్మకాన్ని వెలిబుచ్చుతున్నారు.

మంత్రి అప్పన్నగారికి స్వాగతం

వ్యవసాయమంత్రి శ్రీ గొట్టు అప్పన్నగారు ఆదివారం ఉదయం కర్నూలు నుంచి యిక్కడికి వచ్చారు. వారికి మెదర్ల వెంకటసుబ్బయ్య ఈ కాలవీర రాఘవయ్య అన్నే రాజకుమార్ చౌదరీ, వి. అప్పారావుగారి గార్లు తదితర కృషికార్ పార్టీ ప్రముఖుల కృష్ణాపది ఒడ్డున స్వాగతం యిచ్చారు.

అనంతరం విజయవాడ మునిసిపల్ చైర్మన్ ఇంజనీరు జి. వి. నరసింహారావు ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు శ్రీ కే. సత్యనారాయణ తదితర అధికార ప్రముఖులు కలుసుకున్నారు.

మంత్రుల జీతాలబిల్లు గెజెట్ ప్రకటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, నవంబరు 19: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, శాసనసభ స్పీకరు, డిప్యూటీస్పీకరు, పార్లమెంటరీ కార్యదర్శులు, శాసనసభ్యులకు జీతాలు, అలవెన్సులకు అనర్హతనివ్వడానికీ, కొన్ని అనర్హతలను తొలగించడానికీ నేటి గెజెట్‌లో ఒక బిల్లు ప్రకటించబడింది. నవంబరు తొమ్మిదవ తేదీన ఇదే బిల్లు ఆర్డినెన్సు రూపంలో అమలు జరుపబడింది. మంత్రులకు శాసనసభ స్పీకరుకు నెలకు వెయ్యిరూపాయలజీతం, రెండుమండల యాత్రైరూపాయల ఇంటిఅద్దె, రెండు మండల యాత్రైరూపాయల ప్రయాణప్రభుత్వులు ఇవ్వడానికి ఈ బిల్లు అవకాశమిస్తున్నది. ఈ బిల్లు సమసరించి పార్లమెంటరీ కార్యదర్శులకు నెలకు అయిదువందల రూపాయల వేతనం, ప్రయాణభత్యులు, ఇండ్లఅద్దె అలవెన్సులకంటే కొంత రెండువందల యాత్రైరూపాయలు లభిస్తవి. అయితే చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శికుమాత్రం పైన పేర్కొనబడిన అలవెన్సులతో పాటు నెలకు అయిదువందల రూపాయల వేతనం లభించగలదు. శాసనసభ డిప్యూటీస్పీకరుకు నెలకు మూడువందల రూపాయల వేతనమిస్తారు. ప్రయాణభత్యులు అలవెన్సులు, కోలుజాతి చేటాలతో పాటు శాసనసభ్యులకు నెలకు మూడురూపాయల రూపాయల వేతనం లభించగలదు,

ఉభయ రాష్ట్రాల ఆస్తి అప్పుల విభజన

త్వరలో కాష్ట్రి ప్రభుత్వం కేంద్రానికి వ్రాసే సూచన

కర్నూలు, నవంబరు 19: మద్రాసు అంధ్ర, మైసూరు రాష్ట్రాలమధ్య ఆస్తి అప్పుల పంపిణీ విషయంగురించి త్వరలో ఆంధ్రప్రభుత్వం కార్యప్రభుత్వానికి వ్రాయనున్నది.

ఈ సమస్యకు సంబంధించిన ప్రాథమిక విషయాలను గురించి ఆంధ్రరాష్ట్ర ఆర్థిక, న్యాయశాఖల మంత్రి విశ్వనాథంగారు ఇటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర ఆర్థిక, హోంశాఖల మంత్రులతో సమాలోచనలు జరిపారు.

ఈ విషయం గురించి కాకు కేంద్రమంత్రులతో జరిపిన సంప్రతింపులు కేవలం ప్రాథమిక చర్చలేనని, ఆస్తి అప్పుల పంపిణీ కొక పద్ధతిని ఏర్పాటుచేయాలని తాము అభిప్రాయపడుతున్నట్లే వారు కూడా అభిప్రాయపడుతున్నట్లు కనిపిస్తున్నదని విశ్వనాథంగారు చెడిక్కడి ప్రతినిధులతో అన్నారు.

ఆస్తి అప్పుల విభజనకు ఈ మూడు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో మంత్రుల స్థాయిలో ఒకటి, సెక్రటరీయేట్ స్థాయిలో మరొకటి - మొత్తం రెండు సంఘాల ఏర్పాటు చేయాలని ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు లోగడ సూచించారు. (పి. టి. ఐ.)

పన్నుల పరిశీలన సంఘం

హైద్రాబాదులో విచారణ ప్రారంభం

సికిందరాబాదు, నవంబరు 20: జాస్తి సుబ్బయ్యగారి నాయకత్వాన వేసిన పన్నుల విధింపు విచారణ సంఘం వారు నాగపూరులో ప్రథమ సమావేశం ముగించుకొని ఇవాళ మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

ఈ సంఘంవారు 25 వ తేదీ వరకూ ఇక్కడ వుండి, ఇక్కడి వివిధ వర్తక వాణిజ్య ప్రతినిధులనుండినీ, సంస్థానాధీశ ప్రభుత్వ ప్రతినిధులనుండినీ సాక్ష్యాలు తీసుకొంటారు. ఈ హైదరాబాదు కార్యక్రమం తరవాత వారు ఒకరికి ఒకరు విశ్రాంతి తుత్సుకొని, అటుపిమ్మట డిసెంబరు మొదటి వారంలో కాకినాడకు వెళ్తారు.

మంత్రి పట్టాభి రామారావుగారు

కర్నూలు రాజధానికి మరికొంత కాలం ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని ప్రకటన చేశారు.

రాజధానివిషయంలో పట్టాభి రామారావుగారిపైఖరి మారిందని కొందరు భావించి వుండవచ్చునుగాని వారి అభిప్రాయం మారిందని ఎవ్వరూ అనుకోలేదు. అనకూడదు.

అప్పుడప్పుడు మారుతూవున్నవి, మంత్రిగారి విద్యాపాలు, కాటికై ఆధారపడివున్న వైఖరులు మాత్రమే. వారి అభిప్రాయం ఎప్పుడూ ఒక్కటిగా వేవుంటున్నది.

అయితే వారిప్పుడు ఇలా ఎందుకు ప్రకటించారు?

అభిప్రాయానికీ, విద్యాపాలికీ, వైఖరికీ వున్న తేడా తెలియనివారు 'గజిబిజి' అవుతారేమో అని పట్టాభిరామారావుగారు ఆ ప్రకటన చేశారు.

వారి అభిప్రాయంలో మార్పు లేకపోతే మరి పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు "శాశ్వతిక రాజధాని విషయంలో పట్టాభి రామారావుగారు కర్నూలు నిర్ణయాన్ని బలపరచడం మనకు ఒక ఘనవిజయం" అని ఎందుకు అంటున్నారు?

పట్టాభి రామారావుగారు శాశ్వత రాజధాని విషయంలో తమ అభిప్రాయం మారలేదన్నారు. అంటే శాశ్వతిక రాజధాని విషయంలో వారి అభిప్రాయం మారిందని అర్థం తెప్పుకోవచ్చునా?

శాశ్వతిక విషయాల్లో వారికి అభిప్రాయాలంటూ లేవు! ఇవాళ తుండి రేపు పోయేవాట్ని గురించి అభిప్రాయాలు ఎందుకు?

* * *

మంత్రి పట్టాభిరామారావు గారు ఒకప్పుడు కర్నూలు నిర్ణయాన్ని మార్చివేయలేదు. మరొకప్పుడు ఆ నిర్ణయాన్ని బలపర్చకూడదేకపోయి వారు; ఆనిర్ణయాన్ని వ్యతిరేకించకూడదేకపోయినారు.

అప్పుడు పరిస్థితులే అనిర్ణయంగా వున్నవి. పరిస్థితులు కదులుతగా వారు అనిర్ణయస్థితిలో వున్నారు.

అయినా ఆరోజుల్లోకూడా వారు కర్నూలు నిర్ణయానికి కాస్తైత బలపరచ వలసివచ్చేగాని, ఎవరైనా కాస్తైత తీసుకొని నిర్ణయాన్ని బలపర్చమనే బలపర్చారు.

అటు, ఇటు, అన్ని

అన్నారు. అన్నప్రకారం చేశారు కూడా.

ఇది జాస్తి కాటికి గాక.

* * *

జూలై 25 వ కూడా వారు ఇదే విధంగా వున్నారు. ఆరోజున ఎవరూ కాస్తైత బహిరంగపరచలేదు. రాజగోపాలాచారిగారు స్వేచ్ఛ ఇచ్చామన్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు స్వేచ్ఛ లేదన్నారు.

ఏది వున్నదో, ఏది లేదో తెలుసుకోవడం కష్టంగానే, అలా తెలుసుకున్నంతవరకు ప్రకటనలేక పట్టాభి రామారావుగారు "నొప్పింపక, తానొవ్వక, తప్పించుకు తిరుగువాడు ధన్యుడుమతీ!" అన్నారు.

అంతే. వారి అభిప్రాయం అప్పటికీ యిప్పటికీ ఒకటే.

కర్నూలు వెళ్లినతర్వాత మారిందల్లా విద్యాపాలు మాత్రమే.

విశాలాంధ్రలో వారి విద్యాపాలు ఎక్కువైంది. విశాలాంధ్ర ఏర్పడివేళ్లే వుంది వారికి హైదరాబాద్ వెళ్లేవరికి.

తిరిగి కర్నూలు వచ్చేవరికి ఆ విద్యాపాలు ఎక్కువైంది. విశాలాంధ్ర వారికి కళ్లకు కట్టినట్లుంది.

శాసనసభలో సభ్యులు విశాలాంధ్రాపరంగా మాట్లాడుతూ వివరించ కలుగుతున్నారు.

ఆంధ్రరాజ్య విదేశాంగ వ్యవహారాల మంత్రిగా వారు విశాలాంధ్ర విషయమై విశేషశ్రద్ధ వహిస్తున్నారు.

వారి విషయంలో అయినా శ్రద్ధ వహిస్తే ఆ విషయం సిద్ధిస్తుంది.

కమతేకే పెంపెకంటి వెంకటసుబ్బయ్యగారు పట్టాభి రామారావుగారి మార్పు తమకు ఘనవిజయంగా చెప్పుకొంటున్నారు

ఇవాళ శాశ్వతిక రాజధానికి అభ్యంతరం లేకుండా వారు తీసుకొనే రేపు శాశ్వతిక రాజధానికి కూడా అభ్యంతరం ఉండకుండా వారుపడ్డారా!

రెండేళ్ళపాటు రాజధానిగా మరికి వచ్చిన పట్టణం, అకస్మాత్తుగా మరికి రాకుండాపోయినా, మరి అంటూ వుండాలేగాని.

* * *

మంత్రి అప్పన్నగారు, ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు రాజధాని విషయంలో చేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధాలు కావన్నారు ముఖ్యమంత్రి.

"అయితే ఇద్దరూ రైటు కాకపోతే ఇద్దరూ తప్పే" అని మా ప్రకాశం గారు వ్యంగ్యం చేశారు.

పరిస్థితిలో ఏ ఒకరు తప్పు అయినా, రైటు అయినా ప్రమాదం. ఇద్దరూ తప్పు అయినా, ఇద్దరూ రైటుఅయినా ఎవ్వరికీ ప్రమాదం లేదు! ముఖ్యమంత్రికి సమస్యాలేదు.

* * *

కర్నూలువారు శాశ్వతిక రాజధాని విషయమై కలతి చెందవలసిరం లేదని ముఖ్యమంత్రి పలుమారు ఇచ్చారు. ప్రకటనలు చూచి గజిబిజి కావద్దని ధైర్యం చెప్పారు. అప్పన్నగారి ప్రకటనకు 'గజిబిజి' అయిన శ్రీ సంజీవరెడ్డిగారు ఏమీ అనలేదు.

వారు కర్నూలు వారిలో కలిసిపోవడం ఎలాగా అని ఆలోచిస్తూవున్నారు.

బర్మా విద్రోహుల కార్యాలయం

ప్రభుత్వసేనల వశం

రంగూన్, నవంబరు 19: బర్మాలో దొంగకాటు యుద్ధాన్ని సాగిస్తున్న కమ్యూనిస్టుల కాబాసు దెబ్బతింటే ప్రధాన కార్యాలయాన్ని తమ వైపు వ్యాపల పట్టుకొన్నట్లు బర్మా యుద్ధశాఖవారు నేడు ప్రకటించారు.

ఈకార్యాలయం బర్మా పశ్చిమ తీరంలో పేసిన్ జిల్లాలో పాట్ పెలట్ గ్రామంలో రంగూనుకు 100 మైళ్ల దూరంలో వుంది. బర్మా సైన్యాలు దీనిమీద దాడిచేసి కమ్యూనిస్టుల మిలిటరీ కార్యాలయాలను, పారిశ్రామిక కార్యాలయాలనుగూడా ధ్వంసంచేసి వేసాయి. ఈసందర్భంలో 6 గిడ్డంగులు, 18 బారకాసులు, ఈసైన్యాల వశం అయినవట. ఇక్కడ కమ్యూనిస్టులు తూర్పుగా తిరిగిపోయుంటారు.

పత్రికా సంగారే సభానాయకుడు

కర్నూలు, నవంబరు 20: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ సంగుటూరి ప్రకాశంపంతులుగారు ఆంధ్ర శాసనసభానాయకుడుగా ఉంటారని ఈనేళ ఇక్కడ తెలిసింది.

శాసనసభ కార్యక్రమాల అధ్యక్షులు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావుగారి చేత ఈనెల 22 వ తేదీ మధ్యాహ్నం పదిగంటలకు గవర్నరు శ్రీ పి. ఎమ్. త్రివేదీగారు ప్రమాణస్వీకారం చేయిస్తారు.

ఆంధ్ర శాసనసభ తొలి సమావేశం ఈనెల 23 వ ఇక్కడ ప్రారంభ మవుతుంది. శాసనసభ కార్యక్రమాల స్వీకరణ అనాటి మధ్యాహ్నం శాసనసభ్యులచేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం ఆయనే శాసనసభ కార్యక్రమ స్వీకరణ ఎన్నిక జరిపిస్తారు. (పి. టి. ఐ.)

హైద్రాబాద్‌లో భూసంస్కరణలు

మాజీమంత్రులతో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని చర్చలు

సికిందరాబాద్, నవంబరు 20: ప్రభుత్వ రూపంలో హైదరాబాదు కాలుదాటి, వ్యవసాయ భూములపట్టం సవరణబిల్లు ప్రతిపక్షపక్షాన నాయకత్వం వహించిన మాజీ మంత్రులు బద్దూరి బసవరాజు, కొల్లాపురి గాంధీగార్లు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులైన వి. టి. కృష్ణమాచారిగారితో ఇవాళ ఉదయం కలుసుకొన్నారు. ఆబిల్లు విషయంలో తమ అభిప్రాయలేమిటో అయినకు వివరించదలచుకున్నారు. ప్లానింగ్ కమిషన్ సిఫారసుల పరిధిలోనే దానిని మెరుగుపెట్టి ఏకీభవించాలని వారు కోరినట్లు తెలుస్తున్నది.

కృష్ణమాచారిగారితో నేటి తమ సంభాషణలు కేవలం ప్రాథమిక స్వభావమైనవనీ, డిసెంబరు 1 వ తారీఖు, ఢిల్లీలో జరగనున్న ఆ బిల్లు మీద స్వయంగానికి రాగల నేటి సంభాషణల అనంతరం సవరణలు తయారుచేసి ఖర్లతో వెళ్తారు. ఢిల్లీలో జరగనున్న ఆ సభలో హైదరాబాదు ప్రభుత్వ సభ్యులున్న ప్లానింగ్ కమిషన్ మధ్యాహ్నం కాకు ఇవ్వబడు రూపంలో బిల్లుకు విముఖులైన ఇద్దరు సభ్యులు కాంగ్రెసు ఎం. ఎల్. సి. ప్రతినిధులు గూడ పాల్గొంటారని తాము అయిన అన్నారు.

హైద్రాబాద్‌కు రాక

హైదరాబాద్, నవంబరు 19: ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు వి. టి. కృష్ణమాచారిగారు ఢిల్లీనుంచి ఇవాళ ఇక్కడికి వచ్చారు. వారు ఇక్కడ రోజులుంటారు. అయినకు విజయాశ్రయంవద్ద ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారూ, ప్లానింగ్ మంత్రి డాక్టరు. కొల్లా రెడ్డిగారూ, ఆర్థిక వృద్ధిశాఖ కమిషనరు జహీర్ అహమ్మద్‌గారూ స్వాగతమిచ్చారు.

కృష్ణమాచారిగారు కొలుజాతి పరిరక్షణబిల్లు సందర్భంలో కాంగ్రెసులో సమేతంగా వివిధరాజకీయ పక్షాల వారినీ కలుసుకొన్నారు. మంచిదర్శప్రజాశాక కారకలాలు ఎంతమట్టుకు జాగ్రత్తగా తెలుసుకొంటారు. 21 తేదీ వారు నిజామాబాదులో భారతీ పేరక సమాజ కార్యకర్తల సభలో ప్రసంగిస్తారు.

కృష్ణమాచారిగారు ఇప్పుడు ఇక్కడికి వచ్చిన ముఖ్యకారణం రేపు డిసెంబరు 10 తేదీ నాడు జరుగనున్న సంస్థాన శాసనసభ ప్రత్యేక సమావేశంలో అమోదింపబోతే ఆ బిల్లులకు యున్నకొలుజాతి బిల్లు విషయమై ఎదురు తిరిగిన కాంగ్రెసు సభ్యుల అభిప్రాయాలేమిటో ఇదమిత్థంగా ఖుర్దుగా తెలుసుకొంటానని.

పనసవర్తికి లోహియా రాక

సికిందరాబాద్, నవంబరు 20: ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు డా. రామమనోహర్‌లోహియా ఢిల్లీనుంచి ఇవాళ మధ్యాహ్నం విమానంలో ఇక్కడికి వచ్చారు. వెంటనే పనసవర్తికి వెళ్లిపోయారు.

అక్కడ కేపటేడియం ఆరంభం కానున్న హైదరాబాదు ప్రజాసోషలిస్టు పార్టీ ప్రథమ వార్షిక సభకు లోహియాగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

లోహియాగారికి విడుదల కార్యక్రమం వద్ద స్థానిక ప్రజాసోషలిస్టు కార్యకర్తలు స్వాగతమిచ్చారు.

వెంకటాపురం ఉన్నత పాఠశాల ఆటస్థలం

భూమి స్వాధీనానికి ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: తూర్పు గోదావరిజిల్లా వెంకటాపురంలోని నూరూరు ఎస్టేట్ తాలూకు ఆరు ఎకరాల జమీందారీ జరాయితీ భూమిని ఆ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆటస్థలం ఏర్పాటు చెయ్యడానికి స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది. ఈ స్వాధీన కార్యక్రమం అమలు జరిపే విషయంలో ధిక్రాజమండ్రి స్పెషల్ అసిస్టెంట్ విజంట్ కలెక్టరుగా వియమింపబడారు.

వెంకటాపురం, చిన్న టేకూరు చెర్వులు

నీలం సంజీవరెడ్డిగారి తనిఖీ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: మూపరిటెండింగ్ ఇంజనీరు శ్రీ కేసురాజారావు గారు వెంటరాగా మంత్రి సమీపంలోని వెంకటాపురం, శ్రీకాకుళం సమీపంలోని చిన్న టేకూరు చెరువులు రాష్ట్రపతి పర్యటనకు వెళ్లారు. ఆ తరువాత పబ్లిక్ పర్యటనకు వెళ్లారు మంత్రి నీలం సంజీవరెడ్డిగారు నేడు తనిఖీచేశారు. వెంకటాపురం చెరువుక్రింద పదిహేడు మండల ఎకరాల ఆయకట్టువున్నది. చిన్న టేకూరు చెరువుకు నీళ్ళుపట్టుకు కెయ్యడానికి వీలుగా ఒకకొండవాగు పక్కనబట్టి కాల్వ ప్రణాళికలో ఇప్పుడే పూర్తయింది. తిరుపురం కెనెయ్యా డివిజన్ కాలువకు ఇప్పటికీ ప్రభుత్వం నేడు తగిలించింది. ఇదేవిధంగా మంత్రి కార్యక్రమంలో కాలువ పొడవునా ఉన్న చెరువులకు నీళ్ళు పట్టుకు కెయ్యడానికి 2 ఎకరాల 56 సెంట్ల భూమి స్వాధీనం చేసుకొనే అధికారం మూడా అనంతపురం కెనెయ్యా డివిజన్ అధికారులకు ఇవ్వబడింది.

తర్కూలు బందిపోటు కేసులో శిక్షలు

తప్పుచేస్తూ హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

మదనపల్లి, నవంబరు 19: కర్నూలు బందిపోటు కేసు అనే పేరిట కర్నూలు కెనుమ్మబడ్డి ఒకటి కెంపు ముద్దాయిలకు వి. వి. కి. కెక్షను 897 క్రింద 7 సం. కఠినశిక్ష మరి పలుసంవత్సరాల జరిమానా విధిస్తూ గానించిన ఉత్తరువును అపీలులో హైకోర్టు న్యాయమూర్తులు కృష్ణస్వామయ్యగారు రద్దుచేసి ముద్దాయిలను విడుదల చేస్తూ తీర్పు యిచ్చారు.

18-9-51 నేటిరాత్రి కర్నూలు ప్రాంతీయ పోలీసుల మరి పలువురు ఆర్మ్డ్ పంతొమ్మిండు రెండుఎద్దుల బండ్లలో పోలీసులు వేషంకొని తిరిగివస్తూ ఉండగా ముద్దాయిలు బందిపోటు చేసినట్లు కేసు నమోదయింది. హైకోర్టు న్యాయమూర్తి ప్రాసిక్యూషన్ పోలీసుల వాంగ్మూలములను విశ్వసించక ముద్దాయిల శిక్షలను రద్దుచేశారు.

శ్రీ సి. రామకృష్ణారెడ్డి, శ్రీ సి. వెంకట్రామరెడ్డి, శ్రీ మల్లిఖార్జున్ రెడ్డి గార్లు, ముద్దాయిలతరఫున, శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగారు పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రభుత్వం తరఫున వాదించారు.

మేడిచర్ల భూస్వాముల ఔదార్యం

భూదానయజ్ఞానికి 540 ఎకరాల దానం

హైదరాబాదు, నవంబరు 20: మెదక్ జిల్లా మేడిచర్ల తాలూకాలో నలుగురు భూస్వాములు భూదానయజ్ఞ సమితికి 540 ఎకరాల భూదానం చేసినట్లు సమితికార్యదర్శి ఉప్పొల్లతో నేడిక్కడ శ్రీనివాసరావుగారు ఇవాళ విలేఖర్లతో చెప్పారు.

ఆ తాలూకాలో రెండురోజుల పర్యటన ముగించుకొని శ్రీనివాసరావుగారు ఇవాళ ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆ నలుగురి లో ఒక్క భూస్వామే స్వ

అమెరికా ప్రభుత్వంలో కమ్యూనిస్టులు

వివాదం సమసిపోవాలని ఐసెన్‌హోవర్

వాషింగ్టన్, నవంబర్ 18: అమెరికా ప్రభుత్వంలో కమ్యూనిస్టులు ఉన్నారన్న వివాదం వచ్చే నవంబర్ ఎన్నికల వాటికి పూర్తిగా సమసిపోతుందన్న ఆశను ప్రెసిడెంట్ వెలిబుచ్చాడు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అమెరికన్ ప్రజలు కలకాలం ఒకరిని చూసి ఒకరు భయపడుతూ ఉంటారని కాను భావించడమని అయన అన్నాడు.

ట్రూమాన్ హయాంలో పనిచేసిన సెక్రటరీ డైటీ మీద ఆరోపణలను గురించి అడిగా, మేరీ విసుగ్గా, ఆ విషయమై కాను చెప్పేదేమీ లేదని అన్నాడు.

రైల్వే పనివారలకు సౌకర్యాలు

రైల్వే ఉపమంత్రి ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 16: రైల్వేలను వుపయోగించుకుంటున్న ప్రజల ఎడగల కార్యతలను రైల్వేల ఉపమంత్రి శ్రీ అలగేశన్ మొన్న కాయంత్రం రైల్వే పనివారల సమావేశంలో వివరించాడు. తూర్పు రైల్వే పనివారల సంఘం అధ్వర్యాన సమావేశం జరిగింది. శ్రీ యస్. యన్. సింగ్ అధ్యక్షతన జరిగింది. పనివారల తరపున ఒక వినతిపత్రం సమర్పిస్తూ గృహ సమస్యలు, యితర సౌకర్యాల విషయంలో పనివారలకు అధికారులకు గల సంబంధం రెజర్వేషన్లు-ఎగ్జిక్యూటివ్ వంటివి కాపుండాలని కోరారు.

శ్రీ అలగేశన్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం రాకమునుపు యిప్పుడు పనివారలకు గల సౌకర్యాలను ఒకసారి పరిశీలించి చూచుకోవలసిందిగా పనివారలను కోరాడు. వివిధశాఖల ప్రతినిధులు యీ తూర్పు జోనులో వుంటారనీ, కాను సూచిస్తున్నామన్నాడు.

చిత్తరంజన్‌వద్ద నిర్మించిన కాటేజీలు యింకా నిర్మించాలని తమ ఆశయమని, ప్రభుత్వం యేటా రు 6 కోట్లు పారిశుధ్య మరమ్మతులకు, కొత్త కాటేజీల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నదనీ ఒక్క తూర్పు రైల్వే బడ్జెటులో 1 కోటి రూ. లు. కేటాయించబడ్డదనీ అన్నాడు. ఇంకా 85 లక్షల రూ. లు. కావాలని జనరల్ మేనేజరు కోరుతున్నాడని చెప్పాడు.

మద్యనిషేధం పట్ల ఆంధ్ర ప్రభుత్వ వైఖరి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: మద్య నిషేధ కార్యక్రమంపట్ల ఆంధ్ర ప్రభుత్వ కార్యవిధానం త్వరలో మారవచ్చునని యిక్కడి అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. నిన్న జరిగిన సమావేశంలో మద్యనిషేధం గురించి కూడా మంత్రివర్గం చర్చించింది. మద్యానికి గల ఆదాయ విలువనుగురించి, దాని వల్ల వచ్చే ఆదాయం గురించి ప్రభుత్వం క్షుణ్ణంగా గమనించినట్లు తోస్తుంది. నిన్నటి సమావేశంలో మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం గురించి చర్చించడం వరకే జరిగిందా కాని, నిర్ణయం చేయబడలేదని తెలుస్తున్నది.

ఇక ముందుకూడా రాష్ట్రంలో మద్యనిషేధం అమలులో వుండదనని పక్షే ఇంకా కఠినంగా అమలు జరుపుతామని తాసిల్ దారులకు చెప్పడానికి జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి అన్నాడు. కనుక నిన్నటి సమావేశంలో మద్యనిషేధ కార్యక్రమం ఎంతవరకు అమలు జరపాలనే విషయం గురించి చర్చించడానికి మద్యనిషేధశాఖ మంత్రి ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మద్యనిషేధ కార్యక్రమ సంస్థ సభ్యులని సమావేశం పేరు జరుగనున్నది.

మద్యనిషేధం రద్దుచేయాలి

కొత్తపేట, నవంబరు 16: తాలూకా మాజీ కలుగేరి పనివారల మహాసభ నిన్న భూపాడిలో జరిగినది. ఉయ్యూరు అదెయ్యగారు అధ్యక్షత వహించారు. పోటూరు హనుమంతరావు, యార్లగడ్డ భీమయ్యగారలు మాట్లాడారు. మద్యనిషేధంవలన జీవనోపాధి పోగొట్టుకున్న మాజీ గీతపనివారలకు నీరా, తాటిచెట్ల తియారుచేసుకొనుటకు అనుమతి లభించలేదనీ, మద్యనిషేధం వెంట కోర్టు రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ కాపు పభ్యులకు, ప్రజలకు తమకోర్కెలను బహిరంగపరచాలని విజ్ఞప్తిచేశారు. పిదప శ్రీయుతులు ఉండ్రకొండ అప్పయ్య అధ్యక్షులుగ, ఉయ్యూరు అదెయ్య, అలూరి శ్రీరంగం ఉపాధ్యక్షులుగను, యార్లగడ్డ భీమయ్య కార్యదర్శిగను, కవరి లింగయ్య, ఉప్పాల రంగారావుగారు సహాయ కార్యదర్శులుగను కార్యవర్గం ఎన్నుకోబడెను.

కాయంత్రం బహిరంగ సభ జరిగింది. శ్రీ పోటూరు హనుమంతరావుగారు వివిధ సమస్యలపై ప్రసంగించారు. ఆంధ్ర శాశ్వత రాజధానిగా విజయవాడ- గుంటూరులో తిరిగినవని ఉద్ఘాటించారు. వై. భీమయ్యగారు వందనాలర్పించారు.

'బి', 'సి' తరగతి రాష్ట్రాల రద్దుప్రసక్తి

తనకు వర్తమానంలేదని మైసూరు ముఖ్యమంత్రిప్రకటన

బెంగుళూరు, నవంబరు 19: రాజ్య ప్రముఖ పదవుల రద్దుమనుగురించి భారతప్రభుత్వం చర్యలు తీసుకొనే సంగతి తనకేమీ తెలియదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ. హనుమంతయ్యగారు నేడిక్కడ విలేఖర్లతో చెప్పారు.

పార్టు-'బి' రాష్ట్రాల ఏర్పాటును తీసివేయడానికిపోలిగా రాజ్యాంగ చట్టాన్ని సవరించడానికి సంబంధించి పత్రికలో పడిన వార్తలనుగురించి మాట్లాడుతూ, పార్టు-బి. రాష్ట్రాలను తీసివేయడమంటే రాజప్రముఖులను మరి ఉండకుండా చేయడమన్నమాటే నని హనుమంతయ్యగారన్నారు.

రాజప్రముఖ్ పదవులరద్దును గురించి అధికారిత్యాగాని, వ్యక్తిగతంగాగాని తనకెట్టి అభిప్రాయా ఇంతవరకూ లేదనికూడ తమరు అన్నారు. ఢిల్లీలో ప్రధానిని, హోంమంత్రిని ఇటీవల కేరళలోనున్నాను కాబట్టి ఈ విషయంనిమీ వారితో చెప్పలేదు." అనిన్ని ఆయన పేర్కొన్నారు.

మిషనరీలపై కేసు

మతవైషమ్యం రెచ్చగొట్టారనే ఆరోపణ

కృష్ణగంజి (బీహారు), నవంబరు 18: ఇస్లామ్‌పూరు రోమన్ కాథలిక్ మిషను అధిపతిఅయిన మార్టిన్ మిషనరీ రెవరెండుబయో రెఫర్లా పైనను, అతని శిష్యుడని చెప్పబడుతున్న భారతి పై దుడు పెయిక్ పైనను తీసుకున్న పరిచిన కేసువిచారణ ఈ వేళ యిక్కడ స్థానిక ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో ప్రారంభమైంది.

మత విద్వేషాన్ని రెచ్చగొట్టి సందుకు కొంటెగా ప్రవర్తించినందుకు వీరిపై 486 ఐ. పి. సి. క్రింద కార్డు కేసు దాఖలుచేశారు. ఈ కేసు విషయమై స్థానికులు విశేష శ్రద్ధాసక్తులు కలిగివుండడంవల్ల కోర్టుహాలు క్రిక్కిరిసి వున్నది.

ముద్దాయిలకు కేరాలు తమని వినిపించడానికి తాము యెట్టి పేరకూ చేయలేదని వారు చెప్పారు.

డిసెంబరు 16వ ప్రాసిక్యూషన్ సాక్ష్యం పుచ్చుకుంటారు.

శివుని బొమ్మలను, శాంతిమూర్తుని బొమ్మలను తగలబెట్టారని, బొగారీ గ్రామంలో కనుక మారి జన కాలంలో పిలకజాట్లను కత్తిరించారని ప్రాసిక్యూషనువారు ముద్దాయి లైన రెవ లఫెర్లా పైనను పై చేరం ఆరోపించారు.

తూర్పు కృష్ణాలోని శివాయిజమీ బంజర్లు

ప్రభుత్వమే సాగుకు పూనుకోవాలని విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 18: "వ్యవసాయయోగ్యమైన దాదాపు 20000 యకరాల శివాయిజమీ, బంజరు భూములు తూర్పు కృష్ణా జిల్లాలో వీడుగాపడివుంటున్నవి. వీటిని విశాఖపట్టణం జిల్లాలోని అరకు లోయలో వలె ప్రభుత్వమే స్వంత వ్యవసాయం ప్రారంభించితే జిల్లాలోని అనేకమంది నిరుద్యోగ వ్యవసాయకూలీలకు పనికల్పించుటేగాక, అధికోత్పత్తికి తోడ్పడ దోహదం చేసినట్లవుతుంది. కావున ఆంధ్ర ప్రభుత్వం తక్షణం యిందుకు అవసరమైనచర్యలు తీసుకోవాలి." అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు పక్షనాయకార్యదర్శి శ్రీ కొండా మూర్తన్నగారు నేడొక సూచనచేశారు.

తూర్పు కృష్ణా జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తల పథిలలో ప్రసంగించి శ్రీ మూర్తన్నగారు తిరిగి వచ్చిన అనంతరం ఈ ప్రకటన చేస్తూ, "వ్యవసాయయోగ్యమైన ఈ భూములు యింతకాలంగా వీడుగా వుండటం విచారకరం. యిప్పుడిప్పుడే కొందరు కల్లాటి రైతులు సాగుకు పండిస్తున్నారు. ఈ ప్రాంతంలోని పల్లెగ్రామాలలో వంటచెరకు కరువు తీర్చుటకైనా యీ బంజర్లలో పదునుదుతో బలవంతపా పెంచి పనో, యింతవరకు వంటచెరకుగా దుర్వ్యయం చేయబడుతున్న పశువుల పేడ ఎరువులుగా మిసుల్పకోవచ్చు. ఈ భూములను చేలుచేసి పాసులోనికి తీసుకురావాలని శ్రీ రాజగోపాలాచారి ప్రభుత్వం కొంత కృషి చేసినప్పటికీ, ఈ విధానం వలన పెద్దపెద్ద భూస్వాములకే లాభం కలుగుతుంది. భూసంస్కరణలు, గరిష్ఠ భూపరిమాణం నిర్ణయించాలంటున్నప్పుడు భూస్వాములను ప్రోత్సహించుట మంచిది కాదనీ. పనికారిపద్ధతిన వ్యవసాయకూలీలకు ఈ భూములు యివ్వాలనే మూలక ఒకటున్నదికాని, పనికారి వ్యవసాయ సంఘాల పద్ధతుంగా పని చేస్తేతనుట దుర్లభం. కనుక ప్రభుత్వం స్వంత వ్యవసాయం ప్రారంభించాలనీ వారు కోరారు.

కుష్ఠరోగులైన బిచ్చగాళ్ల పోషణ

ప్రభుత్వానికి హిందూ కుష్ఠనివారణసంఘ కార్యదర్శి సూచనలు

తిరుపతి, నవంబరు 17: యాత్రా స్థలాలలో, కుష్ఠరోగులైన బిచ్చగాళ్లకు ఆశ్రయం, పోషణ కల్పించేందుకు, హిందూ కుష్ఠనివారణ సంఘ గౌరవ కార్యదర్శి ప్రభుత్వానికి యీదిగువ సూచనలు చేశారు. పెద్ద యాత్రాస్థలాలలో కొద్దిపాటి పెన్సు విధించాలి కార్పొరేషను, మున్సిపాలిటీలు, కుష్ఠరోగులైన బిచ్చగాళ్ల విషయమై వంటకే శ్రద్ధవహించి పనిచేయాలని వాళ్ళకోసం ఒకమాదిరిఇల్లు కట్టించడమని, అవసరమైతే, పట్టణాలలో దుకాణాలముందు కూర్చోకుండా తిరిగే వాళ్ళను తొలగించాలని సూచించారు.

వీళ్ళకు పనికి కల్పించేందుకు దేవాలయం డబ్బు వినియోగించాలి. ప్రభుత్వము, పబ్లిక్ హెల్త్ డైరెక్టరుతోను, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరుతోను, హిందూ దేవాదాయ ధర్మాదాయాల కమిషనర్‌తోను సంప్రదించి పెన్సు విధించడానికి ఒప్పుకోలేదు. రెండవ మూడవ విషయమై అవగా ఘనిస్తాపాలిటీలు, కార్పొరేషన్లు బిచ్చగాళ్లకు ఇళ్లు నిర్మించాలనే విషయం-ఇప్పుడు అమలులోఉన్న ఉత్తర్వులు చాలని ప్రభుత్వం అభిప్రాయపడింది. కుష్ఠరోగులకు పనికి కల్పించే విషయమై, ధనసహాయం చేయబలసింది గా, దేవాలయాధికారులను కోరవచ్చునని ప్రభుత్వం అంగీకరించింది.

ఆంధ్ర అమ్మకాలపన్ను అప్పిలేట్ ట్రిబ్యూనల్

మదరాసు, నవంబరు 19: శ్రీ పి. రంగనాథంచెట్టిగారు అధ్యక్షులుగను, శ్రీ యస్. పి. రాధాకృష్ణనాయుడు, శ్రీ వి. కే. ఉపేంద్రప్పగారు సభ్యులుగను గల ఆంధ్ర అమ్మకాలపన్ను అప్పిలేట్ ట్రిబ్యూనల్ మైలాపూరు అలిబర్ రోడు నెం. 20 గృహంలో నవంబరు 28వ తేదీనుండి అపీళ్లను విచారించడం ప్రారంభిస్తుందని విడుదల చేశారు.

మద్రాసు ప్రైవేట్ అడవుల సంరక్షణ చట్టం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: 1949 మద్రాసు రాష్ట్ర ప్రైవేట్ అడవుల సంరక్షణ చట్టం అమలులో వుంటే కాల వ్యవధిని 1958 డిసెంబరు రెండవ తేదీనుంచి మరొక సంవత్సరం వరకు పొడిగించుటకు తేదు వలసవచ్చిన గెజెట్‌లో ప్రభుత్వం ఒక బిల్లు ప్రకటించింది. పైన పేర్కొనబడిన శాసనాన్ని సవరించే ఒకబిల్లు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలో వున్నది అయితే అవసరాన బిల్లును డిసెంబరు రెండవ తేదీలోగా శాసనసభ పరిశీలనకు ప్రవేశ పెట్టడం సాధ్యం కాక పోవచ్చునని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. కనుక పాతచట్టం జీవితాన్ని 1954 డిసెంబరు రెండవతేదీ వరకు ప్రభుత్వం పొడిగించవలసిన అవసరం ఏర్పడింది.

ట్రేడ్ మార్కు చట్టాల పరిశీలక సంఘం

న్యూఢిల్లీ, నవంబరు 19: ట్రేడ్ మార్కులకు, వస్తువులపై వ్యాపార గుర్తులకు సంబంధించిన భారతి శాసనాలను పరిశీలించి మార్పులు సూచించడానికి భారత ప్రభుత్వంవారు ఒక సంఘాన్ని నియమించారు.

ఈ సంఘానికి ట్రేడ్ మార్కుల రిజిస్ట్రార్ శ్రీ కె. ఎస్. కాపరుగారు అధ్యక్షులు, శ్రీ కొచర్ ఖాయ్ అహమ్, కే. టి. షాంకేగారలు సభ్యులు. శ్రీ అలగిరిస్వామి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

బిటిష్ ప్రతినిధులైన థేమెస్ సంఘులతో దాదుగా వుంటారు.

ఈ కమిటీ ప్రధాన కార్యస్థానం బొంబాయిలో వుంటుంది. విచారణ నిమిత్తం వీరు యితర ప్రదేశాలకు గూడా వెళ్లుతారు.

తొత్తనాటక సమాజం

మద్రాసు, నవంబరు 19: శ్రీ లింగమూర్తి ఆర్ట్ థియేటర్, మద్రాసువారు ఆంధ్రదేశంలోని అన్ని ముఖ్యకేంద్రాలలో శ్రీ విశ్వనాథనది రాజాగారు రచించిన "పాలశూట్ పెళ్లి" అను హాస్యరస ప్రధానమైన శృంగారనాటకాన్ని పరిశ్రమతో పర్యటనలో ప్రదర్శింప సమకూర్చారని తెలియచున్నది. ఇందు శ్రీ లింగమూర్తి, బి. యస్. అర్ జగన్నయ్య, వంగర మొదలగు ప్రఖ్యాత నటులు పాత్రధారులు కానున్నారు. ఈ సంస్థకు అధ్యక్షులు శ్రీ చిత్తూరు నాగయ్యగారు. దర్శకులు శ్రీ లింగమూర్తిగారు, సంగీత దర్శకులు శ్రీ బి. యస్. అర్ గారు.



ఇటీవలి పర్యటనలో ఆంధ్ర స్థానికసంస్థలమంత్రి తిమ్మారెడ్డిగారికి గోదావరి రైలుస్టేషనులో శ్రీ నీలికొండ రామారావు, శ్రీ వాగేశ్వరరావు మొదలైన పురప్రముఖుల స్వాగతం.



ఏలూరు రైలుస్టేషనులో మంత్రి తిమ్మారెడ్డిగారికి ఛైర్మన్ శ్రీ రామకోటి వెంకటరావు, వైస్ ఛైర్మన్ శ్రీ రాజబాల గోపాలరావుగారు ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం.



ఆంధ్ర స్థానిక స్వపరిపాలనశాఖామాత్యులకు విజయవాడ రైలుస్టేషనులో పురప్రముఖులు ఛైర్మన్ శ్రీ తులసి రావు, యువజన కాంగ్రెసు కార్యదర్శి సుందర కనకారావుగార్ల స్వాగతం.

"క్షామప్రాంతాలలో నీటివసరుల అభివృద్ధికి 5 కోట్లుధనం చాలదు"

కేంద్రప్రభుత్వానికి ఆంధ్ర ఆర్థికమంత్రి విశ్వనాథంగారి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: ఆంధ్రలోని కరువు ప్రాంతాలలో నీటి వాడుదల సౌకర్యాల అభివృద్ధికి కేటాయించబడిన అయిదుకోట్ల రూపాయల మొత్తం చాలదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలియ చేసినట్లు తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు ఇటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి సి. డి. దేశముఖ్ తో కలసుకొని ఆంధ్రలో కరువు ప్రాంతాల యొక్క అవసరాలను అయనకు ఎరుక పరచారు.

ఆంధ్రలోని కరువు ప్రాంతాలలో ప్రధాని నెహ్రూ క్రిందటి సంవత్సరం పర్యటించడం, అతనితో శ్రీ సి. సి. భట్టాచార్యగారి నాయకత్వాన కొంతమంది ఉద్యోగులు ఆంధ్రలోని కరువు ప్రాంతాలలో పర్యటించి ఆయా ప్రాంతాలలోని ప్రజల అవసరాలను పరిశీలించడం పాఠకులకు తెలిసిన విషయమే. తత్ఫలితమే దాని ప్రారంభంలో ఆపథకంలోని కేంద్ర ప్రభుత్వ సాయానికి నివేదిక సమర్పించారు. అనివేదిక ఇంకా అమలు జరగవలసి వున్నది. ఆంధ్రలో ముఖ్యంగా కరువు ప్రాంతాలలో చాలాకాలం క్రిందట పెట్టిన తాత్కాలిక పథకాలకు ప్రకారాలే వున్నాయి. వాటిని ప్రారంభించడమే ఇంకా జరగలేదు. దుబ్బు అయిపోతున్నది. తత్ఫలితంగా చాలా కాలం క్రిందటనే అమలు జరుపబడవలసిన తాగిన్న ప్రణాళికల పరిశీలనలు జరిపించడమా లేక వాటన్నింటినీ ప్రారంభించే పథకాలతో ప్రత్యేకం ఆంధ్ర ప్రభుత్వం ఎదురుకొంటున్నది.

ఈ పాత కొత్త ప్రణాళికలన్నింటినీ అమలు జరపడాన్ని గురించి విశ్వనాథంగారు చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ ప్లానింగు కమిషను వివరాలు పరిశీలించడానికి స్వీకరించినట్లు తెలుస్తున్నది.

ఉపముఖ్య మంత్రి నీలం సంజీవ రెడ్డిగారు డిసెంబరులో ఢిల్లీవెళ్ళే సందర్భంలో ఈ ప్రణాళికలను గురించి చర్చలు కొనసాగిస్తారు. తత్ఫలితంగా ఆంధ్ర అభివృద్ధికి చేయవలసిన కార్యక్రమ అభ్యర్థులకోక నిశ్చితమైన రూపం రాగలదు.

అంధ్రవిశ్వవిద్యాలయం

సెనెటుకు రొక్కం లక్ష్మీనరసింహం గారి ఎన్నిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 19: శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్‌కు రొక్కం లక్ష్మీనరసింహంగారు ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

సెనెట్ సభ్యుల నామినేషన్

కర్నూలు, నవంబరు 19: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెటుకు విశ్వకళాపరిషత్తు చాన్సెలర్ ఈ క్రింది వారిని నామినేట్ చేశారు:

శ్రీయుతులు బి. బి. రెడ్డి, బి. శివమన్న, బి. పి. పోతరాజు, ఎమ్. వి. గంగాధర శివ, కా. కృష్ణ దేవ. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి నరసర్మ, వీ. రామ్నామ, జజాల సయ్యద్ అహమ్మద్, శ్రీయుతులు కె. రాజమన్నారు, బి. యస్. పంజీపరెడ్డి, జి. హరిసర్వోత్తమరావు, ఎన్. సుబ్బారాయుడు శేష్ఠి, కాముల జాటి బుచ్చిరాయుడు, జిల్లేళ్ల వెంకట్ రావు, తమ్మన్నగారలు.

'అమెరికతో పాకిస్తాన్ బేరాలమాట అబద్ధం'

పాక్ గవర్నరు జనరల్ ప్రకటన

లండన్, నవంబరు 19: పాకిస్తాన్లో సైనిక స్థావరాలు ఏర్పాటు చేసుకోవడానికి అమెరికాకు అవకాశమిచ్చి అందుకు బదులుగా ఆ దేశం నుంచి సైనికసహాయంపొందడానికిపాకిస్తాన్ అమెరికాతో బేరాలాడుతోందన్న వార్తలు నిరాధారమైనట్టివని పాకిస్తాన్ గవర్నరు జనరల్ గులాం మహమ్మద్ ఇవ్వాళ అన్నారు.

ఈ వార్తలు ఎంతవరకు నిజమన్నది తెలుసుకోవడం అవసరమన్నది ఆలోచించకుండా భారత ప్రధాని నెహ్రూ వీటిపై వ్యాఖ్యానించడం తమకు చాలా ఆశ్చర్యం కలిగించిందనికూడా అయన అన్నారు.

నెహ్రూ మొన్న ఆదివారంనాడు ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ ఈ వార్తలను గురించి, పాకిస్తాన్ రాజ్యాంగ నిర్మాణంగురించి చేసిన విమర్శలను పురస్కరించుకొని గులాం మహమ్మద్ ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు. అందులోనే ఈవిషయం తెలిపారు.

పాకిస్తాన్ రాజ్యాంగం ముసాయిదాలోని కొన్ని నిబంధనలను గురించి నెహ్రూ విమర్శిస్తే, అవన్నీ ఆ నిబంధనల లక్ష్యం పాకిస్తానును ఇస్లాం రిపబ్లిక్‌గా రూపొందించడమనీ, ఇస్లాం మతమే ప్రజాస్వామికమనీ దానిని మరోవిధంగా ఎందుకు అర్థం చేసుకోవడమనీ అయనన్నారు.

అల్పసంఖ్యాకులకు తక్కువరకపు పౌరహక్కులు ఇవ్వజూడిందనే విషయంలో, ప్రాథమికసూత్రాల ఉపసంఘం తమ నివేదికలో ముస్లిమేతరులకు, ముస్లిములకుంటే టు వంటి హక్కులనూ, అవసరమయిన అన్ని రక్షణలనూ ఇచ్చిందనీ, అధికసంఖ్యాకులకు ప్రత్యేకించిందల్లా రాజ్యాధిపతి ముస్లిము అయివుండాలన్నదేనని, ప్రజాస్వామ్యం కలకాలంగా వుంటున్న దేశాలలోకూడా రాజ్యాధిపతి బహుసంఖ్యాకుల మతస్థుడై వుండాలన్న నిబంధన వున్నదికనుక ఇందులో విరుద్ధమేమీ లేదనీ గులాం మహమ్మద్ అన్నారు. పాకిస్తాన్ ఎవరి అదుపుజాడల్లోనూ నడిచేదిగా వుండదనీ, ఎవరిచేతా చెప్పించుకొనే స్థితిలోకూడా వుండదనీ అయనన్నారు.

ఆయుధ పరికరాలు ఇతరత్రా తెచ్చుకోవటం 'అవివేకం'

కరాచి, నవంబరు 19: పాకిస్తాన్లో ఆయుధ పరికరాలను బ్రిటన్నుంచి తెచ్చుకొంటున్న పాకిస్తాన్, ఇప్పుడు పశ్చిమాసియా నుంచి తెచ్చుకోదలచడం 'అవివేక'మని బ్రిటన్ కామన్వెల్త్ సంబంధాల కార్యదర్శి లార్డు స్వింటన్ ఇవాళ ఇక్కడ అన్నారు.

ఈయన ఇవ్వాళే ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు. కాలుసుకోజా జంబూరు. పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ పాకిస్తాన్ అమెరికా రక్షణ సంబంధాలనుగురించి తమకేమీ తెలియదన్నారు. పత్రికలలో ఇంతవరకూ వీటినిగురించి రకరకాల వార్తలూ వచ్చినమాటనిజమే అయినప్పటికీ అవన్నీ అటువంటి వేదైనా వుంటే అందుకు సంబంధంలేనివి. అన్ని దేశాలకూ దానితో ప్రమేయం లేదనుకోవడానికి బ్రిటన్ కారణంకిందనీకూడా అన్నారు. ఈ రక్షణ వ్యవస్థ ప్రతిపాదనను ఆదరణలో పెట్టడం సాధ్యమవుతుందా లేదా ఇప్పుడు చెప్పలేమన్నారు.

తిరిగి పాకిస్తాన్ సైనికపరికరాలకొనుగోలు విషయమై కూటాడుతూ, అటువంటివాటిని రెండు దేశాలనుంచి కొనడంలో చిక్కులు తలెత్తాయనీ, పాకిస్తానుకు సహాయాలు చేయడంలో బ్రిటన్ ఎప్పుడూగానీ వైముఖ్యం చూపిన సంగతి తమకు తెలియదనీ, పాకిస్తాన్ కొనుగోళ్ళను గురించిన సమాచారం కొరకదేశానికి అందచేసిన కూటకూడా నిజంకాదనీ స్వింటన్ అన్నారు.

'కామన్వెల్తులోని ఒక రాజ్యం ఒక యయుటి రాజ్యంతో రక్షణ ఒడంబడిక చేసుకోవడం విషయమై బ్రిటన్ అభిప్రాయం మేమిటని అడిగా, అటువంటి ఒడంబడిక ఇదివరకే కామన్వెల్తులోని ఆస్ట్రేలియా, న్యూజీలాండులకూ, బయటి అమెరికాకూ జరిగివున్నదిగదా.

నెహ్రూను కమ్యూనిస్టేతర ఆసియా వాయువుగా పరిగణిస్తారా అని అడిగా, భారతదేశ ప్రధాన మంత్రిగానే ఆయనను పరిగణిస్తామన్నారు.

'ఆసియాకి ద్రోహం'

త్రివేండ్రం, నవంబరు 19: ప్రాచ్య ప్రపంచంలో సామ్రాజ్యవాదులు కుతంత్రాలు ఫలించేందుకు పరికరంగా విని యోగం కావడానికి సిద్ధపడడం ద్వారా పాకిస్తాన్ ఆసియా అంతటికీ, ముఖ్యంగా ముస్లిం దేశాలకున్నూ ద్రోహం చేస్తోందని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

ఆగస్టులో మేము తమకున్న జర్మన్ పరిస్థితులనవి ఇటీవలి సంఘటనలు, కొల్లడి అయిన విషయాలు ఋజువు చేశాయి. కాశ్మీరును మరో కొరియాగా మార్చడానికి కాక, ఇండో పాకిస్తాను ఉపఖండం, బర్మా, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, మధ్య ప్రాచ్యాల స్వాతంత్ర్యానికి ముప్పు తెచ్చిపెట్టడానికి కూడా పన్నాగాలు పన్నబడుతున్నాయి. ఇదంతా తన డాలర్ బలంతోనూ, సైనికశక్తితోనూ ఆసియాను దాస్యశృంఖలాల బద్ధం చేయాలన్న అమెరికా యూలంగానే జరుగుతున్నది. అమెరికా ఎప్పుడు సైనాను తన చెప్పుచేతలో వుంచుకోవడానికి ప్రయత్నించి విఫలమైంది. ఈమాదు అక్కడ ప్రజాతంత్ర ప్రజారాజ్యం దృఢంగా స్థిరపడింది. తర్వాత అమెరికా కొరియాద్వారా తన ప్రయోజనాలు సాధించుకోవ ప్రయత్నించింది. ఫలితంగా ఇంతవరకూ అక్కడ 28 లక్షలకొరియన్లుమారణహోమమైనారు. ముస్లిం రాజ్యమని చెప్పుకొని పాకిస్తాను ఆసియాయొక్క ముఖ్యంగా ముస్లిం దేశాలయొక్క స్వాతంత్ర్యానికి ముప్పు తేవడంలో ఒక సాధనం అవుతూండడం శోచనీయం. అని బక్షీ అన్నారు.

రివిన్యూమంత్రి మిర్ కాశిం పాకిస్తాన్ వాయువులు మూడవశాతికి చెల్పులున్నారు. పాకిస్తానును ఇతనులు ఎట్లా అమ్మివేయవచ్చునో వారు చేసి చూపారన్నారు.

ప్రపంచ శాంతికి మహాగాయత్రీ యజ్ఞం

హైదరాబాదులో ప్రారంభం

హైదరాబాదు, నవంబరు 17: హైదరాబాదు దివ్యజీవన సమాజ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ప్రపంచ శాంతికోసమై విశ్వజనీన డాక్టరు వరదింగరావు గారి నేతృత్వంలో మహా గాయత్రీయజ్ఞం ప్రారంభింపబడింది. దీనికి 25000 ఆహుతుల చొప్పున 5 రోజుల కార్యక్రమం పెట్టబడింది. ఈ సందర్భంలో విశ్వ హాయంత్రం జరిగిన బహిరంగ మహాసభకు ముఖ్యమంత్రి బుద్ధుల రామకృష్ణ రావుగారు అధ్యక్షత వహించారు. కె. యాదగిరి రావుగారి యోగాసన ప్రదర్శనం కూడా జరిగింది. తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ రామకృష్ణ రావుగారు నేటి మత పరిస్థితికి ప్రాచీన సంస్కృతి ధర్మాలను లక్ష్యం చేయకపోవడమే కారణమనీ, పాశ్చాత్య దేశాలలో నేడు ప్రవేశింపబడుతున్న యోగవిద్యను భారతదేశంలో పాఠశాలా ప్రణాళికలయందు చేర్చుటవల్ల మానవజీవనం గొప్ప యువకులక్షుద్యుదయం పొందిన్నట్లయితే, ప్రపంచ శాంతికి దోహదమవ్వగలదని అన్నారు.

నేటి బహిరంగ సభకు ఇందులు రామచంద్ర రావుగారు (రెవిన్యూ బోర్డు సభ్యుడు) అధ్యక్షత వహించారు. సికిందరాబాదు దివ్య జీవన సమాజ అధ్యక్షులు యస్. సుబ్బారావుగారు మాట్లాడుతూ, దైవిక జీవితంలో యజ్ఞ క్రియాముఖాన్ని వ్యక్తం చేశారు.

పాకిస్థాన్‌లో యుద్ధస్థావరాలు: కరాచీ ఖండన

కరాచీ, నవంబర్ 19: అమెరికా తమకు పేలుళ్ళు, ఆయుధాలు సమకూర్చి తమ దేశంలో అమెరికాకు యుద్ధ స్థావరాలిస్తామని పాకిస్థాన్ అంగీకరించినట్లు వచ్చిన వార్తలను పాక్ ప్రభుత్వ వర్గాలు నేడిక్కడ ఖండించాయి.

బొంబయి, నవంబరు 18: గత వత్సరంలో బొంబయి రాష్ట్రంలో జరిగినంత జనాభాఉత్పత్తి మరే 'స్టేట్'లోనూ జరగలేదని జనాభాలెక్కల నివేదికల్లో తేలింది.

కావలెను

కాల్వలకు పేటెంట్లుకావాలి. ఉచితధరాంపిన్సు కుఅర్హతుపొందాలి. GIRSON Knitting Works. Ludhiana-2.

ఆంధ్రబ్యాంకు, లిమిటెడ్,

హైదరాబాదు:

మచిలీపట్నం.

ప్రకటన

కర్నూలులో, రెజిస్టేషను క్రిమినేరియట్ భవనమందు ఈ బ్యాంకు యొక్క శాఖాధికారి 'సే' ఆఫీసు ఈ నెల 28 తేది సోమవారం నుండి ప్రారంభింపబడును. మెంబర్ల అనుకూలమునకై, ఈ ఆఫీసు ఆ పట్టణ్లో పెనుమ్సు జరుగుచున్న ఎంతకాలము తెలిసి యుండబడును.

ఇ. రామచంద్రమూర్తి,

యం. పి., సి. ఎ., బి. ఎ. బి.,
18-11-53. జనరల్ మేనేజరు.

ఇండియన్ బ్యాంక్ లి॥

(స్థాపితం: 1907)

హెడ్ ఆఫీసు: కార్టు పిచ్‌రోడ్డు మద్రాసు-1.

లోకల్ ఆఫీసులు

ఎగ్మోర్, పాండీ బజార్, ఎస్ప్లనేడ్, పెరంబూర్, తిరువళ్ళిక్కేణి, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పరసవాక్కం, పెరియమెట్టు, రాయపురం & తాంబరం (సబర్బన్) దక్షిణఇండియా యందంతటనూ, బొంబాయి, న్యూఢిల్లీలోను శాఖాచీలు, పబ్ ఆఫీసులు కలవు.

మూలధనము

అనుమతి పొందినది	రు. 1,00,00,000
వసూలైనది	రు. 72,00,000
చెల్లించినది	రు. 57,80,000
రిజర్వు & ఇతర ఫండ్సు	రు. 73,50,000
డిపాజిట్లు (30-6-53 న)	రు. 22,15,09,878

అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.

యస్. గోపాల అయ్యర్,
(No. 1.) సెక్రటరీ.



"ఆంధ్రరాజధాని విజయవాడే"

కాట్రగడ్డ రాజగోపాలరావుగారి ప్రకటన

మద్రాసు, నవంబర్ 19: కాట్రగడ్డ రాజగోపాలరావు, (ఎం. ఎల్. ఎ.) గారు ఇల్లా తెలియచేస్తున్నారు: "భాషాప్రయుక్త రాష్ట్ర విచారణ సంఘము త్వరలో రానున్నదని, అంతవరకు మనం వేచిఉండాలనీ కాంగ్రెసు నాయకులు జోకొట్టుతున్నారు. మనకు చాలా విచారణ సంఘాలు వ్యవహారం కాగా అనుభవమైంది. వి. ఎస్. రాజు కమిటీ, భారీ కమిటీ, జె. వి. పి కమిటీ, ధార్ కమిషన్, మిశ్రా విశాలాంధ్ర అన్నీ కాలి కడలోపిరుగాలు. ఇంతి అనుభవంతో హైదరాబాదు అంత సులభంగా ఆంధ్రకు రాజధానిగా వస్తుందంటే ఎవ్వరూ నమ్మలేదు."

"మనం ఇప్పుడు నిర్ణయించుకోవలసినది ఆంధ్రరాష్ట్ర రాజధాని అట్టి అవకాశం మరల మీకిస్తామనీ, కాబట్టి సమయం గాలడంతో మీరు ఆ అవకాశాన్ని తీసుకోవచ్చనీ కాంగ్రెసు మహాసభాధ్యక్షులు, భారత ప్రధాన మంత్రి అయిన పండిత నెహ్రూ హామీ ఇచ్చివున్నారు. వారి హామీ ప్రకారం ఆంధ్ర రాజధాని మనం నిర్ణయించుకుంటాము.

"కర్నూలు శాశ్వతమైన రాజధాని అని నిర్ణయించిన పని అయిపోయినది. అక్కడి యంత్రాలు అధికార ద్రవ్యాన్ని వినియోగించడం విశేషం గాదు. ఆంధ్ర రాష్ట్రానికి సహజమైన, సర్వమైన, సర్వజనులు ఇష్టమైన రాజధాని విజయవాడయే. అదే నిర్ధారణ కావాలని ఆంధ్ర మహాజనులు కోరుతున్నారు. కావలసిన్నట్లులో అధిక సంఖ్యాకులు వాంఛిస్తున్నారు. వారి అభిప్రాయం నెగ్గి తీరుతుంది. విశాలాంధ్ర వచ్చినప్పుడు హైదరాబాదు రాజధాని కావడానికి ఎవ్వరికీ అభేదభావం లేదు. అల్లాగే జరిగి తీరుతుంది. ఈ లోపల ఒకవంక ఉద్రేకాలు రెచ్చగొట్టి మరోవంక తమ ప్రపంచాల ఫలితాలు అనుభవానికి రాకోయేసరికి కలవరపడ్డ తీరుకుంటూ మరి హెచ్చరించే వైఖరిని ప్రజలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. రాయలసీమ పరిస్థితుల సమన్యాయానికి విజయవాడ-గుంటూరు రాజధాని అన్నదమ్ముల్లా ఉండాలి. అదే సరైన పరిష్కారం కాగలదు."

శ్రీ మూర్తిరాజు ఓటు కర్నూలుకే నట

కాకినాడ సూడెం, నవంబరు 18: కాకినాడ సూడెం నియోజక వర్గంలోని ఓటర్లు ఆంధ్ర రాజధాని 'విజయవాడ - గుంటూరు ప్రాంతాలకు మళ్ళియుండాలని కాంక్షిస్తున్నారు కాబట్టి యీదుబాటులేదు ఓటు చేస్తారని శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజుగారిని ఒక ఓటరు ప్రశ్నించగా యీ విషయాలు తెలిపారు. కర్నూలుకే ఓటు చేస్తామని అయన అన్నారు. అయితే నియోజక వర్గంలోని ఓటర్ల అభిప్రాయం తెలుసుకొనుటకు ప్రయత్నిస్తారా? అని మరొక ప్రశ్న వేయగా, ఓటర్లు యిటు అటు కూడా యుంటారు కాబట్టి వారి అభిప్రాయం తెలుసుకో వలసిన అవసరం లేదని అన్నారు. అయితే యిటీవల కాంగ్రెసు కార్యవర్గులు రాజధాని విషయంలో ఓటు చేసేందుకు స్వేచ్ఛ లున్నాయని చేసిన ప్రకటనలు గురించి మీ అభిప్రాయం మేమిటి అని ప్రశ్నించగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో రాజధాని సమస్య వచ్చినపుడు తీరంతా తీర్మానమునకు కట్టుబడి అనుకూలంగా ఓటు చేసినవారికి, కాని యిప్పుడు ఏపదవులు లభించనని విలాకైంది యీవిధంగా ప్రకటనలు చేస్తున్నారనీ మెజారిటీ కర్నూలుకే వస్తుందా? విజయవాడ - గుంటూరు ప్రాంతాలకే వస్తుందో ఖచ్చితంగా చెప్పలేనని మూర్తి రాజుగారు అన్నారు.

అలపాటి వెంకట్రామయ్య గారి ప్రకటన

మద్రాసు, నవంబరు 19: అలపాటి వెంకట్రామయ్య ఎం. ఎల్. ఎ. గారు ఇల్లా తెలియచేస్తున్నారు: "ఈ నవ పథి ఆంధ్రకాంగ్రెసు పక్షము, ఆంధ్ర కాంగ్రెసు సంఘము కర్నూలే రాజధాని అని ఆంధ్రరాష్ట్రానికి ఉండాలని తీర్మానించినది. కాంగ్రెసు కావలసినప్పుడైనా మేము దానికి కట్టుబడక తప్పదు. మాకు వ్యక్తిగతమైన స్వేచ్ఛ లేదనిపించదు. కాంగ్రెసు పక్షం అభిప్రాయమే మా అభిప్రాయము. త్వరలో మా ప్రధాని ప్రయుక్త రాష్ట్ర విచారణసంఘము ఏర్పడనున్నది. వారి నిర్ణయం రాకముందే హైదరాబాదు మహానగరం కర్నూలు రాజధానిగా అయ్యే అవకాశముంది. తత్లోపల కర్నూలునుంచి రాజధాని మార్చితే రక్తపాతం జరుగుతుందని కర్నూలులో కొందరు అన్నట్లు, శ్రీ కోట తిరుపురాయయ్యగారు అనడం చాలా కోపకారణం. అయన అలా అనడానికి ఆధారమేమీ లేదు. రాజధాని వచ్చిన తరువాతి, దానిని విలక్షణంగా వాడుకొనడం కర్నూలుప్రజలకుండే ఆదుర్దాకొద్దీ పథకాలు జరిపి, కర్నూలునుంచి రాజధాని మార్చకూడదని, శాంతియుతంగా ప్రదర్శనలు జరపాలని తీర్మానాలు చేస్తే ఉండవచ్చు, ఇలా చేయడం అవసరమైనా, అతిగా పోవడం మాత్రం గాదు. కర్నూలునుంచి రాజధాని మార్చాలని సర్కారు ప్రజల ప్రయత్నించడం ఎంత అవసరమో, యిలాంటి ప్రదర్శనలు వగైరాలకు రాయలసీమవారు పూనుకోవడము అంత అవసరమే. మన మందరమూ, శాంతియుతంగా హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర పొందించుటకు అందోళన చేయవలసి ఉన్నది. రాజధాని మార్చితే రాయలసీమ ఆంధ్ర రాష్ట్రమునుండి విడిపోవడం నిజం. ఏ మార్పుజరిగినా మా మనం ప్రజల మీద జరగాలి. రాజధాని హైకోర్టులలో యేదో ఒకటి ఎంచుకోవడానికి, శ్రీబాబ్ ఒడంబడిక ప్రకారం, 10,15 యేళ్లదాకా ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో, రాయలసీమకు, ప్రాధాన్యం యివ్వవలెనని గూడా ఉన్నది."

శ్రీయారులు యం. రాజేశ్వరరావు దేవరధరామయ్యగారలు పంపు ప్రకటన చూచాము. కాని వారు తమ ప్రకటనలో ఎంతమంది జాడ్జీలు, ఇంజనీర్లు, కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, సెక్రటరీలు, అండర్ సెక్రటరీలు రాయలసీమవారు ఉన్నారని తెలిపారు. గజెటెడ్ ఆఫీసరలో మాటికెగిరి మంది సర్కారులజాబితా. అందు వల్ల రాయలసీమకు సరాసర్లతో పాటు అన్నింటిలోనూ ప్రాతినిధ్యం ఉన్నదని గొప్ప చెప్ప నవసరంలేదు.

సర్కార్ జిల్లాలలోని ప్రాజెక్టుల ప్రయోజనాన్ని రాయలసీమ ప్రజలు పొందుతున్నారని వారు వాదిస్తారు. అంటే సర్కార్లు ఉత్పత్తి చేస్తే, రాయలసీమవారు కొనుక్కోవడమే కాదు. అన్నింటికీ సర్కార్ల పైఆధారపడాల్సిఉన్నది. ఇలాంటి అధికార పరాధీనత పనికి రాదు. సర్కారు జిల్లాల ప్రాజెక్టులపై పెట్టిన డబ్బు వచ్చి పనిందని రాయలసీమ జనులు తప్పదనిని, రాష్ట్రానికి జరిగించేదేమీ లేదని కొందరు అంటున్నారు. అందుకు కారణ రాయలసీమ మూర్తిగా అభివృద్ధి అయ్యేవరకూ మాకు కాస్త్రం పట్టదన్నారు. రాష్ట్రంలోకి మనుగడ ఎక్కువ బాగా వేశారు. తీరా అచ్చిన తరువాత అవాగ్దానాలు అమలు గన్న అంటే యాలని ప్రయత్నించడం చాలా విచారకరం. పూర్వ వాగ్దానాలను నిలబెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రరాజధాని: తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

తిరుపతి, నవంబరు 18: విశాలాంధ్ర యేర్పడేవరకూ, రాజధానిని కర్నూలులోనే ఉండనివ్వాలని, ఆంధ్రాలకు సమ్మతమైతే తరువాత ఉదయం జరిగిన స్థానిక పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో తీర్మానం చేశారు. కర్నూలే రాజధాని అని గట్టి పట్టు పట్టుకొని కూర్చున్న మంత్రివర్గాన్ని అభినందిస్తూ, యీ విషయంలో మంత్రివర్గానికి పూర్తి సహకారం యిస్తామని యీ తీర్మానంలో కోరినా యిచ్చారు.

వైస్ చైర్మన్ శ్రీ వి. వెంకటమునిరెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర అర్థికమంత్రి తెన్నేటి విశ్వనాథంగారు ఇటీవల మద్రాసులో వచ్చినప్పుడు మద్రాసునగర నందీమనంవారున్ను, పొట్టి శ్రీరాములు మిత్రమండలివారున్ను, మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసుసంఘంవారున్ను వారికి సన్మానం చేసినప్పటిదృశ్యం.

ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగ సౌకర్యాల అభివృద్ధికి సహాయం

ఆంధ్ర ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్లసంఘం తొలి సమావేశంలో మంత్రి సంజీవయ్యగారి హామీ

(ఆంధ్రపత్రిక విశేషము)

కర్నూలు, నవంబరు 19: "ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ల జీతాలు చాలా తక్కువగా వున్నవి. ఈజాడు వారు అనేక సమస్యలు పెడుతూన్నారు. వారు చేసేపనికి గట్టుగా జీతాలివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. ప్రభుత్వం మీకు త్వరలో సహాయపడగలదు," అని ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ల తొలి మహాసభకు దండిన ప్రతినిధుల పథిను నిన్న హాయంకాలం ఇక్కడ ప్రారంభించుచూ ప్లానింగ్ శాఖ మంత్రి డి. సంజీవయ్యగారన్నారు.

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ల సంఘం కార్యదర్శి ఆర్. లక్ష్మణరావుగారు ప్రారంభంలో మంత్రి సంజీవయ్యగారికి స్వాగతపత్రం సమర్పించారు. అందులో ఇలా వున్నది.

